31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
బుధవారం 03 జూన్ 2026


# కేసీఆర్ ప్రతి పేద కుటుంబానికి అండ

- బిఆర్ఎస్ హయాంలో తెలంగాణను దేశంలో అగ్రగామి
- బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2** : కేసిఆర్ ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచారని, బిఆర్ఎస్ హాయంలో తెలంగాణను దేశంలో అగ్రగామి నిలిపారని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డిలతో కలసి హజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవడానికి మరో ప్రజా పోరాటం చేస్తామని, తెలంగాణ వ్యతిరేకుల కుట్రలను చేధిస్తామన్నారు. మాజీ సీఎం కేసిఆర్ -2లో

# ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నాం

- రైసింగ్ తెలంగాణ 2047 విజన్‌తో ముందుకు సాగుతున్నాం
- అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారోద్దీన్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నామని, రైసింగ్ తెలంగాణ 2047 విజన్ తో ముందుకు సాగుతున్నామని, అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారోద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజీకయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యమని డా.బిఆర్.అంబేద్కర్ చెప్పిన అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తున్నామన్నారు. ప్రణాళికబద్ధంగా అభివృద్ధి సాధించడానికి, ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంకు -2లో

### ఘనంగా తెలంగాణ

# ఆవిర్భావ దినోత్సవం

**జిల్లావ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వనెల జెండా**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంతో పాటు జిల్లా పరిషత్ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో..**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెం డాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసు -2లో

# ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలి

**జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ శాఖలో విశేష మైన సేవలు అందించి, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కన బరిచినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు ప్రదానం చేసే అత్యంత ప్రతిష్టాత్మక మైన ఉత్కృష్ట, అతి ఉత్కృష్ణ, సేవ, ఉత్తమ సేవ పోలీస్ పతకాలకు ఎంపికైన 35 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పతకాలకు ఎంపికైన అధికా రులను ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో నిబద్ధతతో, అంకితభావంతో సేవలందిస్తున్న అధికా రులకు ఈ గుర్తింపు లభించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొ న్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేసే సిబ్బందికి వారి సేవలకు తగిన గుర్తింపు ఎప్పటికైనా లభిస్తుం దన్నారు. కష్టపడి పనిచేసే వారికి ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం నుంచి కూడా గౌరవం దక్కు తుందని తెలిపారు. ఈ పత కాలు కేవలం వ్యక్తిగత గౌరవం మా త్రమే కాకుండా మొత్తం పోలీస్ శాఖకు గౌరవాన్ని తీసుకువస్తాయ న్నారు. ఇప్పటికే పతకాలకు ఎంపికైన అధికారులు, సిబ్బంది తమ సేవలను మరింత మెరు గుపరుచుకుంటూ ప్రజలకు ఉత్తమమైన పోలీసింగ్ అందించాలని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కా రాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసు కెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిం చాలని సూచించారు.

# అభివృద్ధిలో ఆదర్శం కరీంనగర్ జిల్లా

- సమగ్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యం
- అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ
- అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా రాష్ట్రం..
- సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రగతి పథంలో తెలంగాణ..

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**





**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2** : అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. -2లో

## పలు పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ ,02 :** ప్రి-ప్రైమరీ తరగతుల బోధన కోసం ఇన్‌స్ట్రక్టర్ (టీచర్), ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి గంగుల నరేశం తెలిపారు.కోరుట్ల పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రకాశం వీధిలో ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు, అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు గడి, నాగులపేట, పైడిమడుగు మరియు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ధర్మారంలో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల నియామకానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన వెల్లడించారు.దరఖాస్తుల స్వీకరణ జూన్ 3వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతతో పాటు ప్రి-ప్రైమరీ ట్రైనింగ్ సర్టిఫికేట్ కలిగిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు. రెండు పోస్టులకూ స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ అటెస్టెడ్ విద్యార్హత పత్రాలు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో బి.సి. కాలనీలోని మండల వనరుల కేంద్రం (మండల విద్యాధికారి కార్యాలయం)లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు నెలకు రూ.8,000, ఆయా పోస్టుకు నెలకు రూ.6,000 వేతనం అందజేయనున్నట్లు మండల విద్యాధికారి గంగుల నరేశం తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో భజన కార్యక్రమం

**-ప్రముఖ క్రికెట్ కామెంటేటర్ మహావాది సుధీర్‌తో ప్రత్యేక కార్యక్రమం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 2 :** మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో అధిక జేష్ఠ మాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెట్ కామెంటేటర్ మహావాది సుధీర్ ఆలపించిన పాటలు భక్తులను అలరింపజేశాయి. సాయంత్రం 6 గంటల నుండి ఏడున్నర గంటల వరకు నిర్వహించిన ఈ భజన కార్యక్రమంలో "మాతో హే మా మాతోహే మా మా జేసే దునియా మే హై కోయి కహా ",దేకో హో దివానో తుమ్హే కామ్ నా కరో రామ్ క నామ్ బదనామ్ నా కరో లాంటి హిందీ భక్తి గీతాలుభక్తులను మంత్రముగ్ధుల ను చేసింది. అధిక జేష్ఠ మాసమును పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఈ భజన కార్యక్రమంలో మహావాది సుదీర్ పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ తెలిపారు. భజన కార్యక్రమం అనంతరం సాయిబాబాకు శేజా హారతి కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో భజనపరులు అవధానుల శ్రీనివాస్, యజ్ఞంభట్ల లక్ష్మీరాజ్యం, తల్లం శ్రీనివాస్ తో పాటు పలువురు భజన పరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన కుటుంబానికి ఛత్రపతి శివాజీ యువసేన అండ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జూన్ 2 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన చిప్ప శ్రీనివాస్ ఇటీవల వడదెబ్బ కారణంగా మృతిచెందడం తో ఆయన కుటుంబాన్ని ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ యువసేన ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం సంచిని అందజేశారు.ఈ సందర్భంగా యువసేన సభ్యులు మాట్లాడుతూ, వేసవికాలంలో తీవ్ర ఎండలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ముఖ్యంగా వడదెబ్బల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సామాజిక సేవే లక్ష్యంగా ఛత్రపతి శివాజీ యువసేన నిరంతరం ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తోందని సభ్యులు తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## కేసీఆర్ ప్రతి పేద కుటుంబానికి అండ

**మొదటి పేజీ తరువాయి....** హాయంలో దేశంలో ఎక్కడా లేనివి ధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడానికి కాంగ్రెస్, బీజేపీలు కారణమని, రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ తగ్గిస్తే నిత్యావసరాల ధరలు తగ్గుతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా ఉచిత విద్యుత్కై ఆంక్షలు పెట్టేందుకు ట్రాన్స్ ఫార్మర్లకు మీటర్లు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, కేసీఆర్ నాయకత్వంలో మరోసారి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శం కరీంనగర్ జిల్లా

**మొదటి పేజీ తరువాయి....** ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ప్రజలనుద్దేశించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.

**12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానం గర్వకారణం**

2014 జూన్ 2న సాకారమైన తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం నేడు అభివృద్ధి, సంక్షేమం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి ప్రతీకగా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని మంత్రి అన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు, ప్రతి తెలంగాణ బిడ్డకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతోం దని పేర్కొన్నారు.

**ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి**

జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, న్యాయాధి కారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, తెలంగాణ ఉద్యమ కారులు, జర్నలిస్టులు, జిల్లా ప్రజలందరికీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సీతా రామచంద్ర జిల్లా సమైక్య ప్రతినిధులకు స్వశక్తి మహిళా సంఘాలకు 116 కోట్ల 10 లక్షల రూపాయల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కును మంత్రి ఎమ్మెల్యేలు కలెక్టరు అందించారు. "అమరవీరుల ఆశయ సాధనే ప్రభుత్వ లక్ష్యం. ప్రజల సంక్షేమం, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది" అని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి ఎమ్మెల్యేలు కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.వారి ప్రతిభను గుర్తిస్తూ అతిథులు జ్ఞాపకాలను అందించారు. అదేవిధంగా మంత్రి ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ఉద్యోగ నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు పలువురు పోలీస్ అధికారులు వివిధ శాఖల అధికారులు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. ఇంతకుముందు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పలువురు అధికారులు ప్రము ఖులు ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో.. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో.. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...** రుణాలను వడ్డీ లేకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. 2025-25 యాసంగి కాలానికి 141 కొనుగోలు కేంద్రాల్లో 15 వేల 302 రైతుల నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.292 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామన్నారు. ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని 7 కోట్ల 69 లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారని, మహాలక్ష్మి పథకంలో భాగంగా 1లక్ష 98 వేల 417 గ్యాస్ సిలిండర్లను రూ.500లకే అందించామని తెలిపారు. గృహజ్యోతి పథకంలో భాగంగా జిల్లాలో 2లక్షల 10 వేల 376 సర్వీసులకు రూ.167 కోట్ల 11 లక్షలను ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలో 381 వ్యక్తిగత యూనిట్లకు రూ.13 కోట్ల 33 లక్షల లక్ష్యం నిర్దేశించగా, 376 మహిళా సంఘాల వ్యక్తిగత యూనిట్లకు ఈ ఏడాది రూ.8కోట్ల 75లక్షల రుణాలను మంజూరు చేశామన్నారు. ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, జిల్లాలో 10వేల 860 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటికే 7 వేల 745 ఇండ్లు నిర్మాణాల్లో ఉన్నాయని, 1274 ఇండ్లు పూర్తి అయ్యాయని తెలిపారు. అర్హులందరికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని, జిల్లాలో 45 వేల 617 × రేషన్కార్డులను మంజూరు చేసిందని తెలిపారు. జిల్లాలో మైనార్టీ మహిళలకు 598 కుట్టు మిషన్లు అందించామని, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో 1559 మంది విద్యార్థులకు ఏడాది 1లక్ష 25 వేల చొప్పున ఖర్చు చేస్తున్నామని, 2025-26 విద్యాసంవత్సరంలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అంతకుముందు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు.జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, ఆర్డీవోలు, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమింద్ర వాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**మొదటి పేజీ తరువాయి....** అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడంలో రాష్ట్రం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పాంజలితో నివాళులు ఘటించారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.... జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద తెలంగాణ ఆవిర్భావ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, భీరం రాజేష్, అద్నాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహం - విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది

### -విద్యార్థులను సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే : డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన కోరుట్ల నియోజకవర్గానికి చెందిన 42 మంది విద్యార్థులకు వెంకట్రావుపేటలోని శ్రీ బాంక్వెట్ హాల్‌లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థుల విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందిస్తూ వారి కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధం. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం సాధించడం గొప్ప విజయమే కాకుండా భవిష్యత్తులో ఉన్నత అవకాశాలకు నాంది. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, పరిపాలనాధికారులు. సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే స్థాయికి ఎదగాలి" అని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు సాంకేతిక విద్యను సద్వినియోగం చేసుకుని దేశ నిర్మాణం లో భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థుల విజయాలతో కోరుట్ల నియోజకవర్గానికి మరింత మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి భవిష్యత్ లక్ష్యాలు, ఉన్నత విద్యాభ్యాసం ప్రణాళికల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల విజయాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పంచుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# చదువులమ్మకు తోడ్పాటునందించండి



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 02 :** పేదరికాన్ని జయించి చదువులో ప్రతిభ కనబరిచిన ఓ విద్యార్థిని ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తోంది. కోరుట్లలోని పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన లక్మం భానుజ్ఞ పదో తరగతి పరీక్షల్లో 574 మార్కులు సాధించి కోరుట్ల మండలంలో ద్వితీయ స్థానం దక్కించుకుంది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ) బాసరలో ప్రవేశం లభించింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉండటంతో ఆమె ఉన్నత విద్య కొనసాగించడం కష్టసాధ్యంగా మారింది. భానుజ్ఞ విద్యాభ్యాసం ఆగిపోకుండా ఉండేందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం ముందుకు వచ్చి సుమారు రూ.40 వేల వరకు సమకూర్చి యూనివర్సిటీలో చేరేందుకు సహకరించింది. అయినప్పటికీ ఆ మొత్తం మాత్రమే ఆమె విద్యా అవసరాలకు సరిపోదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. రోజువారీ జీవనం గడపడం కూడా కష్టంగా ఉన్న కుటుంబానికి చెందిన భానుజ్ఞ వంటి ప్రతిభావంతురాలిని ఉన్నత విద్యకు దూరం కాకుండా చేయాలని పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యాభిమానులు, దాతలు సేవా సంస్థలు స్పందించి నేరుగా విద్యార్థిని ఖాతాకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు. "చదువుకు పేదరికం అడ్డంకి కాకూడదు" అనే భావనతో సమాజంలోని దాతలు ముందుకు వచ్చి ఈ ప్రతిభావంతురాలి భవిష్యత్తుకు బాసటగా నిలవాలని పాఠశాల ఉపాధ్యాయులు ఆకాంక్షిస్తున్నారు.

### విత్తనాలు,ఎరువుల దుకాణాలపై

# టాస్క్‌ఫోర్స్ తనిఖీలు



**చురకలు ప్రతినిధి,ఇబ్రహీంపట్నం, జూన్ 02 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం విత్తనాలు,ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్,ఎస్ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మండల టాస్క్‌ఫోర్స్ బృందం మండలంలోని విత్తనాలు,ఎరువులు మరియు పురుగు మందుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేసి దుకాణాల లైసెన్సులు ,స్టాక్ రిజిస్టర్లు,కొనుగోలు,అమ్మకాల రికార్డులు,నిల్వల వివరాలు,బిల్లుల జారీ విధానాన్ని పరిశీలించారు. రైతులకు విక్రయించే ప్రతి ఉత్పత్తికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని,అనుమతి పొందిన నాణ్యమైన విత్తనాలు,ఎరువులు ,పురుగుమందులను మాత్రమే విక్రయించాలని డీలర్లకు సూచించారు. అలాగే నకిలీ,నాసిరకం లేదా అనుమతి లేని వ్యవసాయ ఉత్పాదనల విక్రయానికి పాల్పడినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదనలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ తనిఖీలలో మండల టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ డిప్లోమా

# సాధించిన కరాటే విద్యార్థులు




**చురకలు ప్రతినిధి,ఇబ్రహీంపట్నం, జూన్ 02 :** జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ గారి ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ పరీక్షలో జగిత్యాల జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెరిట్ అవార్డు బంగారు పథకాలు రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ చేతుల మీదుగా ఇబ్రహీంపట్నం మండలకేంద్రనికి చెందిన కరాటే విద్యార్తులు హరిప్రీత్, హృషికేష్ లకు శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ సమక్షంలో జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ డిప్లోమా ప్రశంసా పత్రాన్ని మెరిట్ విభాగంలో బంగారు పథకాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులు శారీరిక, మానసిక, వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థుల ఎదుగుదలకు ఇలాంటి కరాటే ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు మల్యాల రాజు, పవన్ కల్యాణ్, నవీన్, విశ్వ తేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం పలుచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం కోరుట్ల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కోరుట్ల నలంద హైస్కూల్‌లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు,ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని టీచర్స్ క్లబ్‌లో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు తునికి రాఘవులు, అధ్యక్షుడు ప్రకాష్, అసోసియేట్ అధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శి రుద్ర సుధాకర్, కోశాధికారి వనతడుపుల మురళి, గంగారావు, లక్ష్మీనరసయ్య, బోయిన వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# యువత స్వయం ఉపాధి మార్గాలు పొందాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం యామపుర్ గ్రామంలో తోకల నవీన్ మెకానిక్ షాపు ఎర్పాటు చేయగా సర్పంచ్ లు కనుక నాగేశ్,తోట రమేష్ లు ప్రారంభం చేశారు. ఈసందర్భంగా మాట్లడుతు యువత స్వయం ఉపాధి అవకాశాలు కోసం వెతకకుండా తమకు నచ్చిన పని చేసుకోవాలన్నారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సర్పంచులు సూచించారు. ఈకార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములకుర్తి ప్రజల ఆదరణ మరిచిపోలేను

## -బదిలీ పైన వెలుతున్న పంచాయతీ కార్యదర్శి గుదురు శ్రీకాంత్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (02) :** విధినిర్వహణలో వేముల కుర్తి ప్రజలు చుపిన అదరణ మరిచి పోలేనని బదిలీ పైన వెలుతున్న పంచాయతీ కార్యదర్శి గుదురు శ్రీకాంత్ అన్నారు.మంగళవారం ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యలయం లో వేములకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఈ 7సంవత్సరాల ఉద్యోగ ప్రయాణం అనంతరం సాదరణ బదిలీ లో మెగిలిపెట్‌కు వెలటం సందర్భంగా పాలకవర్గం,గ్రామ నాయకులు, పలువురు శ్రీకాంత్‌ను శాలువలతో, పులమాలలతో సన్మానించి శుభాకాంక్ష లు తెలిపారు. ఈసందర్భం గా శ్రీకాంత్ మాట్లాడుతూ వేములకుర్తి లో తొలిసారి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి వృత్తి పరంగా చాలా అనుభవం గడించానని ,నా ఈ ప్రయాణానికి సహకరించిన పాత,కొత్త పాలక వర్గానికి ,నా తోటి ఉద్యోగులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఇక్కడి నుండి వెళ్ళడం చాలా బాధ గా ఉన్న ఉద్యోగ పరంగా బదిలీ అనేది సహజం నేను మీ అందరిని ,వేములకుర్తి ప్రజలను చాలా మిస్ అవుతానని, నేను గ్రామపంచాయితీ కార్యదర్శిగా 7సంవత్సరాల కాలంలో నన్ను అక్కున చేర్చుకుని నన్ను ఆదరించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నా ప్రయాణాన్ని ఇంతవరకు కొనసాగించేలా సహకరించిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం, సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న,ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,నాయకులు పెంట లింబద్రి ,నాంపల్లి వెంకటాద్రి,వార్డుల సభ్యులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అధికారులకు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలో రెవెన్యూ శాఖలో ఆర్ఐగా పనిచేస్తున్న రమేష్, సినియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మంగ్యనాయక్ లు సాదరణ బదిలలో బదిలీ కాగ మంగళవారం తహసిల్ కార్యలయంలో తహశీల్దార్ వరప్రసాద్ శాలువలతో సన్మానించి వారిసేవలను కోనియాడారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ పాఠశాలలకు ప్రశంసాపత్రాల అందజేత



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులలో పర్యావరణ అవగాహనను పెంపొందించడానికి పాఠశాలల్లో వేసవి శిబిరాల సమయంలో పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించారు. వేసవి శిబిరాలలో అత్యుత్తమ పర్యావరణ కార్యక్రమాలు, విద్యార్థులకు అవగాహన కల్పించిన పనితీరుకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ జగిత్యాల జిల్లాలోని పీఎంశ్రీ జెడ్పీ హెచ్‌ఎస్ ధరూర్ క్యాంప్, పీఎంశ్రీ జెడ్పీహెచ్‌ఎస్(బాలికలు) కోరుట్ల, కేజిబివి మేడిపల్లి,పీఎంశ్రీ టీజిఎంఎస్ వెల్గటూర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ రాజాగౌడ్, జిల్లా విద్యాధికారి రాము, సెక్టోరల్ అధికారి చిప్ప సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -హైదరాబాద్ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్



**చురకలు ప్రతినిధి హైదరాబాద్, జూన్,02 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరా బాద్ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వ హించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పండుగ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమాల్లో ఉద్యోగులు కేంద్ర జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో విక్రమ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు, ఉద్యోగుల సుదీర్ఘ పోరాటాల ఫలితం గానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు.ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి బాధ్యతా యుతంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. సాయంత్రం జరిగిన ప్రధాన ఉత్సవాలకు టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేకంగా సిద్ధం చేసిన కేక్‌ను ఆయన ఇతర నాయకుల తో కలిసి కట్ చేసి అందరికీ తీపి తినిపించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మారం జగదీశ్వర్ తెలంగాణ సాధనలో ఉద్యోగుల పాత్రను గుర్తు చేశారు.ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రతిపాదించిన ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్) అమలుకు కేంద్ర సంఘం చేసిన కృషిని వివరించారు.ఎటువంటి ప్రీమియం భారం లేకుండా స్వతంత్ర ట్రస్ట్ ఆధారిత ఈహెచ్‌ఎస్ పథకం రావడం ఉద్యోగుల విజయమని పేర్కొన్నారు.పథకానికి వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని,వాటికి మద్దతు ఇవ్వవద్దని ఉద్యోగులకు సూచించారు.డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో టీఎన్జీఓల కీలక పాత్రను, సకల జనుల సమ్మె సమయంలో ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను గుర్తుచేసుకున్నారు.ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం ట్రెజరర్ ఉమ, క్లాస్–IV కేంద్ర అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఖాదర్ బిన్ హసన్, నాగర్ కర్నూల్ అధ్యక్షులు బి. వెంకటేష ్, నల్గొండ అధ్యక్షులు ఎన్. మురళి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కూరాడి శ్రీనివాస్, నల్గొండ జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్ కుమార్ తదితర నాయకులు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అండర్-11 క్రికెట్‌లో ప్రతిభ చాటిన ముస్కు సిద్ధార్థ్ రెడ్డి

## -భారత మాజీ కెప్టెన్, మంత్రి అజారుద్దీన్ చేతుల మీదుగా సన్మానం



**జగిత్యాల ప్రతినిధి జూన్ 2 :** జగిత్యాల జిల్లా క్రీడా రంగంలో మరో యువ ప్రతిభ వెలుగులోకి వచ్చింది. జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి కుమారుడు ముస్కు సిద్ధార్థ్ రెడ్డి అండర్ 11 క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు.చిన్న వయస్సులోనే క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ భవిష్యత్తు క్రికెట్ స్టార్‌గా ఎదుగుతున్న సిద్ధార్థ్ రెడ్డిని భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని యువక్రీడాకారుడిని అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదల, కఠోర సాధనతో ముందుకు సాగితే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు .క్రీడలపై చిన్ననాటి నుంచే ఆసక్తి పెంచుకున్న తన ఆటతీరుతో కోచ్‌లు, క్రీడాభిమానుల ప్రశంసలు అందు కుంటున్నాడు.అద్భుత బ్యాటింగ్, చురుకైన ఫీల్డింగ్‌తో ఇప్పటికే పలువురు ఎంపికదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. భారత క్రికెట్ దిగ్గజం అజారుద్దీన్ చేతుల మీదుగా సన్మానం పొందడం సిద్ధార్థ్ రెడ్డికి మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు. జిల్లా నుంచి జాతీయ స్థాయి క్రికెటర్‌గా ఎదిగి జగిత్యాల పేరు దేశవ్యాప్తంగా నిలబెట్టాలని స్థానికులు ఆకాంక్షించారు.

# జగిత్యాల పోలీసులకు రాష్ట్రస్థాయి సేవా పతకాలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన సేవా పథకాలకు ఎంపికైన జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు దానంతట అదే వస్తుందని తెలిపారు. ప్రజలకు చట్టపరిధిలో సేవలందించడంతో పాటు ఉన్నతమైన విలువలతో విధులు నిర్వహించడం ద్వారా ప్రజల ప్రశంసలతో పాటు ప్రభుత్వ గుర్తింపు కూడా లభిస్తుందన్నారు. పోలీస్ శాఖలో విశేష సేవలందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ప్రతిష్టాత్మక పథకాలకు ఎంపిక కావడం



గర్వకారణమని, ఈ అవార్డులు ఇతర పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విధుల్లో రాణించి పొందిన పతకాలు జీవితాంతం మధురస్మృతులుగా నిలిచిపోతాయని ఎస్పీ తెలిపారు. సేవా పథకానికి ఎంపికైన అధికారులు అరీఫ్ అలీ ఖాన్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డీఎస్ బీ, జగిత్యాల,టి. సూర్య ప్రకాష్ – ఏఆర్‌ఎస్ఐ, డీఏఆర్, జగిత్యాల, మొహమ్మద్ అబ్దుల్ కలీమ్, హెడ్ కానిస్టేబుల్ మల్లాపూర్ పోలీస్ స్టేషన్, పీ. రాజయ్య – హెడ్ కానిస్టేబుల్ సారంగాపూర్ పోలీస్ స్టేషన్, ఆర్. నర్సింగ రావు, హెడ్ కానిస్టేబుల్ వెల్గటూర్ పోలీస్ స్టేషన్ (డీఎస్బీ అటాచ్మెంట్), సీహెచ్. శేఖర్ – హెడ్ కానిస్టేబుల్ మెట్పల్లి పోలీస్ స్టేషన్, ఆర్. శేఖర్ – హెడ్ కానిస్టేబుల్ డీసీఆర్బీ, జగిత్యాల, ఎ. శ్రీనివాస్ – ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, డీఏఆర్, జగిత్యాలఎం. కిరణ్ కుమార్ పోలీస్ కానిస్టేబుల్ బీర్ పూర్ పోలీస్ స్టేషన్ (సీఎంఎస్ అటాచ్మెంట్), కె. జలపతి పోలీస్ కానిస్టేబుల్ వెల్లటూర్ పోలీస్ స్టేషన్ (డీఎస్బీ అటాచ్మెంట్)లు పథకాలకు ఎంపిక కాగా వారిని జిల్లా పోలీస్ శాఖ తరపున ఎస్పీ శు భాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-అమరవీరులకు నివాళులు అర్పించిన అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎల్లారెడ్డి పేట మండల వ్యాప్తంగా అంబరాన్ని అంటాయి.మండల తహసిల్దార్ కార్యాలయం పైన తహసిల్దార్ సుజాత ఎంపీడీవో కార్యాలయం పైన ఎంపీడీవో సత్తయ్య మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మొదటి బైపాస్‌లో బిఆర్ఎస్ పార్టీ జెండా గద్దె వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వరస కృష్ణ హరి పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు పోలీస్ స్టేషన్ ఎదుట హెడ్ కానిస్టేబుల్ షబ్బీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరిస్తూ అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు నివాళులు అర్పించారు. ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి కాంగ్రెస్‌నేత సోనియాగాంధీ అని సకల జనుల ఆకాంక్షల మేరకు,ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2 ఆవిర్భవించిందన్నారు.ఇలా ప్రతి ఏడాదీ ఎంతో వైభవంగా తన ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపు కుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగంగౌస్ బాయి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్ గంట చిన్న లక్ష్మీ గుల్లపల్లి లక్ష్మారెడ్డి పొన్నాల తిరుపతిరెడ్డి నాయకులు గిరిధర్ రెడ్డి బండారి బాల్రెడ్డి నంది కిషన్ రవియాదవ్ ముద్దుల శ్రీపాల్ రెడ్డి మార్పు సంజీవరెడ్డి జంకె లచ్చిరెడ్డి జనార్దన్ రెడ్డి భూంరెడ్డి సోషల్ మీడియా ప్రతినిధి భీపేట రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**-నారాయణపురం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందిస్తూ ప్యాడ్స్ పెన్నులను నోట్ బుక్స్ పంపిణి**

**-బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన సిరిపురం హర్షిని సూర స్నేహలత గరిపెల్లి ప్రణవీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 02 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్షలో 500 ల కు పైగా మార్పులు సాధించిన 11 మంది విద్యార్థిని విద్యార్థులతో పాటు బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన సిరిపురం రేణుక ప్రవీణ్ కూతురు సిరిపురం హర్షిని ని సూర గంగ రామచంద్రం కూతురు సూర స్నేహలతను గరిపెల్లి స్వాతి రమేష్ కూతురు ప్రణవీ లను వారి తల్లిదండ్రులను నారాయణపురం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా శాలువాలు కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందిస్తూ ప్యాడ్స్ పెన్నులను నోట్ బుక్సను నారాయణపురం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నల్ల పర్శరాములు




ఆధ్వర్యంలో బహూకరించారు, ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సిరిపురం మహేందర్.అంబూరి బాబు. ఎండపల్లి సుదర్శన్ తోట బాలకిషన్ సకినాల పెద్ద లక్ష్మణ్ సిరిపురం ఆంజనేయలు. వంగల కిషన్ బరిగెల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక"

# పర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 02 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశిం చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాలం సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి సిఎస్ రామకృష్ణ రావు,రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్,ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు.ఈనెల 4, 6, 8, 10 వ తేదీలలో గ్రామ, వార్డు సభలను ఏర్పాటు చేసి వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సభలలో ముఖ్యంగా రైతులకు రానున్న వర్షాకాలం, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు వంటి అనేక విషయాలను వివరించాలన్నారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో మండల స్థాయి అధికారులు మొదలుకొని ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.రానున్న వర్షాకాలం, ఆకస్మిక వరదలు, విపత్కర పరిస్థితులపై అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.పోలీసులు, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పరస్పరం సమన్వయంతో ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పర్యావరణ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు.రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ వార్డు సభలు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై రైతాంగానికి,ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.దీంతో పాటుగానే ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం తహసిల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.పెండింగ్ భూభారతి, సాదా బైనామా దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు.ఈ వీసీలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్,డిఆర్ఓ రాథోడ్ రమేష్,ఎస్ డిసిఎల్ఎ నాయక్వాడి జల కుమారి, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపివో శ్రీనివాస్,సిపివో గంగారెడ్డి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 2 :** ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు.రామగుండం సి.పిఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు,పెద్దబొంకుర్ గ్రామంలోని 100రోజుల పని మహిళలకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు చైల్డ్ సేఫ్టీ గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్గురించి ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక,పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 02 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన బైరాగొని చెంద్రగౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకొని స్థానిక సర్పంచ్ బాలరాజు నరస గౌడ్ మంగళవారం అతని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి బండలింగంపల్లి సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ 50కేజీల బియ్యం వితరణ చూసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఆయన వెంట ఉప సర్పంచ్ బొడ్డు రాజు వార్డ్‌సభ్యులు శ్రీనివాస్ చారి,కొడుముంజ రాజు, గంగసరం శ్రీనివాస్,కొత్తపల్లి జాన్,మార్పు దయాకర్ రెడ్డి,కొండే వెంకటరెడ్డి రామాలయం కమిటీ చేర్మెన్ బైరాగొని అంజగౌడ్ సాయిగౌడ్ బైరాగోని యల్లాగౌడ్ రేపాక రాజమల్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శివపరాశక్తి పీఠానికి స్టీల్ ప్లేట్స్,బియ్యం వితరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 02 :** ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే ప్రచారంలో భాగంగా వారు మంచి సంకల్పం తో ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని శివ పరాశక్తి పీఠానికి 50స్టీల్ ప్లేట్స్ 50కేజీల బియ్యాన్ని విరాళంగా బొప్పాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బండ సతీష్-వరలక్ష్మి సాయికృష్ణ,వైష్ణవిలు విరాళం ప్రకటించి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ప్రతి సోమవారం ప్రతి అమావాస్య ప్రతి పర్వదినమున రోజున శివ పరాశక్తి పీఠంలో అన్నదాతలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు.అన్న ప్రసాద వితరణ కోసం ఈ స్టీలు పళ్లెములు ఎంతగానో ఉపయోగపడతాయని వారికి వారి కుటుంబ సభ్యులకి ఆ శివపార్వతుల అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలనీ శివ పరాశక్తి పీఠం వ్యవస్థాపకులు కాసు మనోహర రాజులు వారికి ఆశీర్వచనం అందజేశారు.

# మంచిర్యాల జిల్లాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

## -హాజరైన ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 2 :** మంచిర్యాల జిల్లాలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని పలుచోట్ల తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ముందుగా మంచిర్యాలలోని బైపాస్ రోడ్‌లో గల అమరవీరుల స్థూపం వద్ద అధికార యంత్రాంగం పుష్పమాల సమర్పించి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం నస్పూర్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాలరావు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి వేడుకల్లో పాల్గొన్నారు.పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలు,ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుడుతుందని అన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి కుటుంబానికి వర్తింపజేసి రూ 5లక్షల భీమా అందించేందుకు రూపకల్పన చేస్తుందన్నారు.మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం ద్వారా జిల్లాలో మహిళలకు రూ 141కోట్ల 80లక్షల లబ్ధి చేకూరిందన్నారు.63 వేల 779 మంది రైతులకురూ 537కోట్ల32లక్షలకు పైగా రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా,మహాలక్ష్మి, ధాన్యం కొనుగోళ్లు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లాంటి అనేక పథకాలను ప్రజలకు చేరువ చేసిందన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల అభ్యున్నతికి పాటుపడిందన్నారు. జిల్లాలో అనేక విద్యా పథకాలను అమలు చేసిందన్నారు.సంక్షేమ వసతి గృహాలను విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెరుగైన భోజనం వసతులను కల్పిస్తుందన్నారు.షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మి లాంటి పథకాల ద్వారా ఇప్పటికే జిల్లాలో 36వేల 287 పేదింటి ఆడబిడ్డలకు చెక్కులను అందించడం జరిగిందన్నారు.అన్ని మున్సిపాలిటీలకు అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు.వైద్యరంగం అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కోసం రూ 300 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నట్లు చెప్పారు.రూ 23 కోట్ల 75 లక్షల విధులతో50 పడకల క్రిటికల్ కేర్ ఆస్పత్రి,రూ 129 కోట్ల25 లక్షల నిధులతో ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నా యన్నారు.రూ 40కోట్ల నిధులతో నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో రూ 215 కోట్ల నిధులతో వైద్య కళాశాల నిర్మాణాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. జిల్లాలోని చెన్నూరులో వంద పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం కోసం రూ 32కోట్ల 15లక్షల నిధులను కేటాయించిందన్నారు.లక్షెట్టిపేటలో రూ 8 కోట్ల50 లక్షల నిధులను సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి కేటాయించిందన్నారు.జిల్లాలో రూ 3 కోట్ల60 లక్షల వ్యయంతో మందుల నిలువ గిడ్డంగిని ఏర్పాటు చేసిందన్నారు.భీమారం, కన్నెపల్లి మండల కేంద్రాల్లో రూ కోటి 43 లక్షల చొప్పున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి కేటాయించినట్లు చెప్పారు. వీటితోపాటు అనేక శాఖలలో అభివృద్ధి మార్పుల కోసం భారీగా నిధులను కేటాయించినట్లు చెప్పారు. వేడుకల్లో పాఠశాల చిన్నారులు వేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఆవిర్భావ వేడుకల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ,మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో వివాదం

## -కన్నెపల్లిలో కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ నాయకుల మధ్య గొడవ



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 2 :** మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని రైతు వేదికలో మంగళ వారం కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జరిగిన ప్రోటోకాల్ వివాదం గొడవకు దారి తీసింది. కన్నెపల్లి మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేతి మీదుగా చెక్కులు అందించాల్సి ఉండగా కాంగ్రెస్ నాయకులు అందిం చడం ఏంటని బీఆర్ఎస్ నాయకులు అధికారులను ప్రశ్నించడంతో గొడవ మొదలైంది.కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు నినదించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు వాదనకు దిగారు.మాట మాట పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడింది.దీంతో కాంగ్రెస్ ,బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. పోలీసులు స్పందించి ఇరు వర్గాలకు నచ్చచెప్పి గొడవ పడుతున్న నాయకులను రైతు వేదిక భవనం నుండి బయటకు పంపించారు.కన్నెపల్లి మండలం నాయికినిపేట సర్పంచ్ ఓడేటి పద్మ కళ్యాణలక్ష్మి చెక్కులు పెంచాల్సి ఉండగా అక్కడ ఉన్న సర్పంచ్ భర్త అశోక్‌ను కన్నెపల్లి మాజీ ఎంపీపీ ఎంవి నర్సింగ రావు అడ్డుకున్నారు.ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తి ఒకరిపై ఒకరు కుర్చీలు విసిరేసుకున్నారు.

# పోలీస్ కమిషనరేట్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,కరీంనగర్ జూన్ 02 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారంనాడు 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ బలగాల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు.అదేవిధంగా, కమిషనరేట్ పరిపాలన కార్యాలయం వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు.పతాకావిష్కరణ అనంతరం పోలీస్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు సిబ్బందికి, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లను పంపిణీ చేశారు.శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ, ప్రజల రక్షణలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేసారు.ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, ఆర్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 2 :** మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు. టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.పాత బస్టాండు వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అమరవీరులకు నివాళులర్పించారు.పలుచోట్ల మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు.

# బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర అవిర్బవ దినోత్సవం సందర్బంగా బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యలయంలో అవిర్బవ దినోత్సవ వేడుకలను నిర్వహించడమైనది, ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజ నర్సయ గారు మాట్లాడుతు తెలంగాణ అమరులత్యాగల పునాదుల మిద ఏర్పడినది అని, తెలంగాణ ఏర్పటులో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించినది అని రాజ్యసభలో లోక్ సభలో ఏంపిలతో సంపూర్ణ మద్దతు తెలియచెసినది అని అన్నారు, భౌగోళిక తెలంగాణ మత్రమే ఏర్పడినది అని సామజిక తెలంగాణ ఏర్పడలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియెజకవర్గ ఇంచార్జ్‌లు బోంకురి రమేష్ ,సిపెల్లి కోమురయ్య నియెజక వర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య,రామగుండం ఇంచార్జ్ జింక ఉదయ్, పెద్దపల్లి నియెజకవర్గ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,రామగుండం నియెజక వర్గ ఉపాధ్యక్షులు అరెపెల్లి సంపత్ రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు ఎల్ల స్వామి,మంథని మారయ్య పాల్గోన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత



**చురకలు విలేఖరి, కరీంనగర్, క్రైమ్, జూన్, 02 :** పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నగునూర్ గ్రామానికి చెందిన సూర రాజమౌళి మరియు ఒర్సు నర్సయ్య అనువారు తమ ట్రాక్టర్ నందు వాగు నుండి ఇసుకను దొంగలించి తమ ట్రాక్టర్లో కరీంనగర్ వైపుకు తరలిస్తుండగా నగునూర్ గ్రామం వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు మరియు సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నాగపూరి అజయ్ మరియు ఎలవేణి సంపత్ అనువారు మానేరు వాగు నుండి ఇసుకను దొంగలించి అక్రమంగా రవాణా చేస్తుండగా కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్షెడ్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపించడం జరిగిందని, ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని,సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# నష్టపోయిన గౌడన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** ఈత వనాలు దగ్ధమై నష్టపోయిన గౌడన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ కోరారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు దగ్ధమైన ఈతవనాన్ని దావ వసంత సురేష్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కన్నాపూర్ గ్రామంలోని దాదాపు 27 కుటుంబాలు ఈత వనాలపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. ఈతవనాలు కాలిపోవడం వల్ల వారి జీవనోపాధి లేకుండా అయిందని 5 రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలిపోగా ఇప్పటివరకు అధికారులకు ఎలాంటి సమాచారం లేదనడానికి ఈ ప్రభుత్వం గౌడన్న లపై ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు. వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి గౌడన్నలకు తగిన నష్టపరిహారం అందజేయాలన్నారు. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చెట్టు శిస్తు మాఫీ చేశారని, అనుకోకుండా ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి జారి కింద పడితే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించి గౌడన్న లకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందిస్తాం

**-సొంతింటి కలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని చింతకుంట, ఆరెపల్లి, కొత్తపల్లి మండలం బద్దిపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చింతకుంటలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు ఎంత మేర పనులు పూర్తి అయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరెపల్లి, బద్దిపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో మిగిలి ఉన్న పనుల వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. చింతకుంటలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను త్వరలోనే ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తుందని, అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి గృహం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నాడైనా నేడైనా సొంతింటి కలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కార్పొరేటర్లు గంట కళ్యాణి శ్రీనివాస్, గుమ్మడి రాజ్‌కుమార్,ఆకుల నందిని ఉదయ్,కాంగ్రెస్ నాయకులు అర్ష మల్లేశం, ఖదీర్ షా ఖాన్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా వీడి గులాబీ గూటికి



**- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వీర్నపల్లి సర్పంచ్ దంపతులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 02 :** గత కొంతకాలంగా సీపీఎం పార్టీలో పని చేసిన వీర్నపల్లి సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్ దంపతులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం సిరిసిల్ల తెలంగాణ భవన్లో నిర్వహించిన సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పారు. వారితోపాటు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జెడ్పి మాజీ అధ్యక్షురాలు తుల ఉమ, న్యాలకొండ అరుణ, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సామల దేవరాజు, మాజీ జెడ్పిటిసి కళావతి సురేష్ నాయక్ ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బోయిని రవి, తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ పి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 2 :** రాష్ట్ర అవిర్భవ దినోత్సవం సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్య లయంలో అవిర్భవ దినోత్సవ వేడుకలను నిర్వహించడమై నది,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ మాట్లాడుతు తెలంగాణ అమరుల త్యాగల పునాదుల మిద ఏర్పడినది అని,తెలంగాణ ఏర్పటు లో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించినది అని రాజ్యసభలో లోక్ సభలో ఎంపిల తో సంపూర్ణ మద్దతు తెలియచెసినది అని అన్నారు,భౌగోళిక తెలంగాణ మత్రమే ఏర్పడినది అని సామజిక తెలంగాణ ఏర్పడలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్‌లు బోంకురి రమేష్,సిపెల్లి కొమురయ్య నియోజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, రామ గుండం ఇంచార్జ్ జింక ఉదయ్,పెద్దపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,రామగుండం నియోజకవర్గ ఉపా ధ్యక్షులుఆరెపెల్లి సంపత్ రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు ఎల్ల స్వామి,మంథని మారయ్య పాల్గోన్నారు.

## అత్యుత్తమ పాఠశాలలకు ప్రశంసాపత్రాల అందజేత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, విద్యార్థుల్లో పర్యావరణ అవగాహనను పెంపొందించడానికి పాఠశాలల్లో వేసవి శిబిరాల సమయంలో పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించారు.వేసవి శిబిరాలలో అత్యుత్తమ పర్యావరణ కార్యక్రమాలు,విద్యార్థులకు అవగాహన కల్పించిన పనితీరుకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ జగిత్యాల జిల్లాలోని పీఎంశ్రీ జెడ్పీ హెచ్ఎస్ ధరూర్ క్యాంప్, పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్(బాలికలు)కోరుట్ల, కేజీబీవీ మేడిపల్లి,పీఎంశ్రీ టీజీఎంఎస్ వెల్గటూర్ పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్,జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ రాజాగౌడ్, జిల్లా విద్యాధికారి రాము, సెక్టోరల్ అధికారి చిప్ప సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అజారొద్దీన్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం జగిత్యాల. నియోజకవర్గానికి మైనార్టీ లోన్స్ యూనిట్లు, మైనార్టీ లకు కుట్టు మిషన్ యూనిట్ల సంఖ్యను పెంచాలని,జగిత్యాల పట్టణంలో ఉర్దూ ఘర్ అభివృద్ధికి,హజ్‌భవన్ నిర్మాణానికి కోటిరూపాయల నిధులు కేటాయించాలని, ఉర్దూ మీడియం బోధనకు టీచర్ల కొరత లేకుండా ఉర్దూ టీచర్ల నియామకం చేపట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అజారొద్దీన్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు తదితరులున్నారు.

## యూఏఈలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, గల్ఫ్ దేశాల్లో ఉన్న గల్ఫ్ కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు యూఏఈ ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ అన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి, సుభిక్షత, సామాజిక న్యాయం ప్రగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నానని రాజాగౌడ్ అన్నారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన గల్ఫ్ మృతుల కుటుంబాలకు అందే ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా తొందరగా అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉపాధి లేక గల్ఫ్ దేశాలకు వెళ్లినటువంటి ఆనాటి ఉద్యమకారులు, కళాకారులు వివిధ గల్ఫ్ దేశాల్లో ఉన్నారని వారిని కూడా తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు బత్తిని రాజాగౌడ్ తెలిపారు. అనంతరం కార్మికులు రాజాగౌడ్ కు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి ప్రమోద్, కే రాజు,పి శ్రీకాంత్, బి వినోద్,వి సందీప్,బిసర్సయ్య,రవి కిషోర్,కె ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# మతాల పేరుతో రాజకీయాలు చేస్తే ఫలితాలు శూన్యం

**-మైనార్టీల సంక్షేమానికి సర్కార్ కృషి**
**-జిల్లా కేంద్రంలో మైనార్టీ డిగ్రీ కళాశాల ఏర్పాటు**
**-రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** మతాల పేరుతో రాజకీయాలు చేస్తే అభివృద్ధి శూన్యమని తాను మత రాజకీయాలకు దూరంగా ఉంటానని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ అన్నారు. జగిత్యాలలో మంత్రి అజారుద్దీన్తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్యతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ 1969 నుండి మొదలుకొని అనేక ఉద్యమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వరాష్ట్రాన్ని 2014లో సాధించుకున్నారన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రికెటర్గా తన కెరియర్ ప్రారంభించి ప్రస్తుతం రాజకీయాల్లో కొనసాగుతున్నానని మంత్రి తెలిపారు. మతాల పేరుతో కొందరు రాజకీయాలు చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ అన్నారు. గత రాజకీయాలకు తాను దూరంగా ఉంటానని టీం వర్క్ చేస్తేనే ఫలితాలు వస్తాయని అజారుద్దీన్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైసింగ్ తెలంగాణ పేరుతో ముందుకు సాగుతూ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ కు గుర్తింపు తీసుకు వస్తున్నారని మంత్రి అన్నారు. విద్యా ద్వారానే సమాజంలో మార్పులు వస్తాయని ఎందుకు అనుగుణంగా విద్య వ్యవస్థలో ముఖ్యమంత్రి గారు సమూల మార్పులు తీసుకువచ్చారని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో మైనార్టీ సమస్యలు ఉన్నాయని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మైనార్టీల సమస్యల పై ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అజారుద్దీన్ స్థానిక నాయకులను కోరారు. జిల్లా కేంద్రంలో ఈద్గా, కాబరస్థాన్ ఏర్పాటు పై కలెక్టర్ తో మాట్లాడి సమస్య ను పరిష్కరిస్తానని మంత్రి అజారుద్దీన్' పేర్కొన్నారు. విద్యార్థుల స్కాలర్ షిప్ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. జగిత్యాల లో మెడికల్ కాలేజ్ ను చూస్తే సంతోషంగా ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని ఉర్దూ పాఠశాల సమస్యని పరిష్కరిస్తాని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు. తాను బ్యాటింగ్ ఎంత స్పీడ్ గా చేస్తానో, తాను మంత్రిగా అలానే పని చేస్తానని అన్నారు. జగిత్యాలలో మైనార్టీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని మంత్రి అజారుద్దీన్ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోనే క్రీడాకారులకు సైతం జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగే విధంగా తనవంతుగా కృషి చేస్తానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని మైనార్టీ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి మంత్రి అజారుద్దీన్ కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. క్రీడకారునిగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన అజారుద్దీన్ తెలంగాణ రాష్ట్ర ప్రజల సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావడం చాలా సంతోషమని మంత్రి అడ్లూరి అన్నారు. క్రీడాకారులకు కులం, మతం ఉండదని మంత్రి తెలిపారు. అజారుద్దీన్ మంత్రిగా రాణించి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందని, జగిత్యాల జిల్లా వ్యవసాయానికి మారు పేరుగా మారడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం



**-సీపీ గౌష్ ఆలం**

**చురకలు ప్రతినిధి,కరీంనగర్ జూన్ 2 :** మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వల్ల గానీ, మరే ఇతర వేధింపుల వల్ల గానీ ఇబ్బందులు ఎదుర్కొంటుంటే నిర్భయంగా పోలీసుల ను సంప్రదించాలని జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ విభాగాలు నిరంతరం పనిచేస్తున్నాయని..ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. సామాజిక మాధ్యమాలలో ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో మహిళలు జాగ్రత్తలు వహించాలని సూచించిన సీపీ, మే మాసంలో జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా 8 క్రిమినల్ కేసులు, 19 పెట్టీ కేసులు నమోదు చేశామని, 70 హాట్స్పాట్లపై నిఘా ఉంచి 35 మంది పోకిరీలను రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని కౌన్సిలింగ్ ఇచ్చామని వెల్లడించారు.

# డాక్టర్ కవ్వంపల్లిపై విమర్శలేల?



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 2 :** మానకొండూరు ఎమ్మెల్యే, టి పి సి సి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై విమర్శలు చేయడం స్థానిక కాంగ్రెస్ నాయకుడు తిప్పారపు సంపత్ మానుకోవాలని కాంగ్రెస్ నేత సొల్లు బాబు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత కొద్ది రోజులుగా తిప్పారపు సంపత్.. ఉన్నత స్థానంలో ఉన్న డాక్టర్ కవ్వంపల్లి పై పదేపదే విమర్శలు చేయడం దారుణమన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లిని విమర్శించే నైతిక అర్హత హక్కు సంపత్ కు లేదని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు కవ్వంపల్లి అని అన్నారు. పార్టీలో ఏదైనా అంతర్గత విషయాలు ఉంటే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు ఉన్నారని, వారితో అంతర్గతంగా చర్చించాలి గానీ బహిరంగంగా పత్రికల్లో విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంపత్ పదేపదే విమర్శలు చేయడం మానుకోవాలని లేకుంటే పార్టీ అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని సొల్లు బాబు హెచ్చరించారు.

# సంక్షేమం - అభివృద్ధి - సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన

**-జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా**
**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో భాగంగా ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన తదుపరి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి జాతీయ పతాకాన్ని తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణ రావు ఆవిష్కరించారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పూలమాలలు సమర్పించడం జరిగింది. తదుపరి పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయ రమణారావు గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక,ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు,2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15లక్షల కుటుంబాలకు రూ. 5లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా"పథకాన్ని జూన్ 2నుంచిఅమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు పరిశుభ్రత,ఆరోగ్యం, విద్య,రైతు సంక్షేమం,మహిళా సాధికారత,యువజనాభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నూతనంగా అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు. జిల్లాలోని 547 పాఠశాలల ద్వారా సుమారు 37 వేల మంది విద్యార్థులకు విద్య అందుతోందని, ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో 96 శాతం హాజరు నమోదవుతోందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ. 17 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, రూ. 66 లక్షలతో భవిత కేంద్రాలను అభివృద్ధి చేశామని, పీఎం శ్రీపథకం కింద ఎంపికైన 16 పాఠశాలలను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,18,953 మంది లబ్ధిదారులకు 4,73,691 గ్యాస్ సిలిండర్లను రూ. 14.03 కోట్ల సబ్సిడీతో రూ. 500కే అందించామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో మహిళలు రూ. 193.35 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 6,451 ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని,లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ. 126 కోట్లు జమ చేశామని తెలిపారు. రెండో విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల చొప్పున మొత్తం 6 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రైతు భరోసా కింద 1,54,598 మంది రైతులకు రూ. 114.04 కోట్ల నిధులు జమ చేశామని చెప్పారు. 2025-26 యాసంగి సీజన్లో 334 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రూ. 767.09 కోట్ల విలువైన 3,23,773 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధరను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. నందిమేడారం గ్రామాన్ని మోడల్ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేస్తూ రూ. 51.28 కోట్లతో 1,486 గృహాలు,628 వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డిసిపి రాంరెడ్డి, డిఆర్ఓ రాజేశ్వరి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య ,ఆర్డీఓ బి. గంగయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు,మార్కెట్ చైర్మన్ లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు మరియు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 2 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టాస్క జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన ఉద్యోగ, పెన్షనర్స్, సీనియర్ సిటిజెన్స్ నాయకులను ఆర్డీఓ పి. మధు సూదన్ సన్మానించారు. ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో టీ ఉద్యోగుల జేఏ సీ చైర్మన్ ఎం. నాగేందర్ రెడ్డి, ట్రెసా అధ్యక్షులు ఎం. డి. వకీల్,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, ఎం. డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం, నాయకులు ఎం. డి. ఇక్బల్, సయ్యద్ యూసుఫ్, బాలయ్య, రాజ్ గోపాల్ చారి,తదితరులు పాల్గొన్నారు.